క్లుప్తంగా

పాఠశాలల్లో ఎంఈఓ తనిఖీ



లింగాల: మండలంలోని పద్మన్నపల్లి, అప్పాయపల్లి, చెన్నంపల్లి పాఠశాలలను బుధవారం ఎంఈఓ బషీర్ అహ్మద్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, మధ్యాహ్న భోజనం, బోధన పద్ధతులను పరిశీలించారు.

శివస్వాములకు అన్నదానం

కొల్లాపూర్: మండలంలోని మొలచింతలపల్లి ఫారెస్టు క్వార్టర్స్ వద్ద శివస్వాములకు అటవీ అధికారులు అన్నదానం ఏర్పాటు చేశారు. బుధవారం ఫారెస్టు క్వార్టర్స్ వద్ద శివమాల ధరించిన స్వాములను ఆహ్వానించి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కొల్లాపూర్, లింగాల ఫారెస్ట్ రేంజర్లు చంద్రశేఖర్, ఈశ్వర్ మాట్లాడారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు ముజీబ్ ఘోరీ, శివ, నీలేష్, జయరాజ్, మల్లేష్, బీట్ ఆఫీసర్లు నవీన్, నాగార్జున, కిరణ్, శ్యామ్, లిఖిత, రామంజన్, మాధవి ఉన్నారు.

ఆన్‌లైన్‌లో రూ.55వేలు మోసం

అచ్చంపేట రూరల్: ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే డబుల్ వస్తాయంటూ నమ్మించిన సైబర్ నేరగాళ్లు రూ.55వేలు వసూలు చేశారు. పట్టణంలోని మారుతీనగర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భార్గవి టెలిగ్రామ్‌లో జనవరి 31న వచ్చిన లింక్‌ను ఓపెన్ చేయగా, ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెడితే డబుల్ వస్తాయని సందేశాన్ని అనుసరించి యూపీఐ ద్వారా వివిధ సందర్భాల్లో రూ.25వేలు, 3వేలు, 19,800, 7,000, రూ. వెయ్యి చొప్పున మొత్తం రూ.55,800 పంపించింది. ఆ తర్వాత రెస్పాన్స్ రాకపోవడంతో బుధవారం అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రమేష్ తెలిపారు.

మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

తాడూరు: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, జ్యోతిరావుపూలే ఆశయాలను ఆచరిస్తూ వాటిని ముందుకు తీసుకెళ్లాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న కోరారు. బుధవారం మండలంలోని గుంతకోడూరు, అల్లాపూర్, ఆకునెల్లికుదురు గ్రామాల్లో కేవీపీఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మల్లేష్, రాజు, జాని, ప్రశాంత్, పరశురాములు, తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు రిలే దీక్షలు



చారకొండ: బైపాస్ బాధితులకు న్యాయం చేయాలని బుధవారం రెండోరోజు రిలే దీక్షలు ప్రారంభించారు. వారికి మద్దతుగా సీపీఎం మండల కార్యదర్శి బాలస్వామి, కేవీపీఎస్ వంగూరు మండల అధ్యక్షులు పులిజాల అశోక్ సంఘీభావం తెలిపారు. రిలే దీక్ష లో చిట్టెమ్మ, అలివేల, విజయ, వెంకటమ్మ, లాలమ్మ, బాల్‌నారి, లింగమయ్య, కిరణ్ ఉన్నారు.

నేటి నుంచి ఉర్సు



వెల్దండ: మండల కేంద్రంలో సయ్యద్ ఖాజాజిందా (షా)వలి ఉర్సు గురువారం నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు బుధవారం నిర్వాహకులు తెలిపారు. 13న గంధం, జామ మజీద్ నుంచి గంధం ఊరేగింపుగా వెళ్తారన్నారు. 14న దీపారాధన, 15న ఖురాన్ పఠనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దర్గా ముజావర్ కమిటీ సభ్యులు మహ్మద్ శంషోద్దీన్, మహ్మద్ ఇలియాస్, మహ్మదీ ఫరీద్, మహ్మద్ సాదిక్, ముస్లింలు ఉన్నారు.

ఆరోగ్యానికి ధ్యానం అవసరం

లింగాల: మనిషి ఆరోగ్యంగా ఉండడమే గాక వ్యాధుల నుంచి దూరంగా ఉండేందుకు యోగాసనాలు, ధ్యానం ఎంతో అవసరమని పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీ ధ్యాన ప్రచార కార్యదర్శి ఆంజనేయరెడ్డి, ప్రచారకర్త జ్ఞానేశ్వరి తెలిపారు. బుధవారం మండలంలోని అంబట్‌పల్లి, శాయిన్‌పేట, దత్తారంలో పర్యటించి, ధ్యానం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పిరమిడ్ సంస్థ సభ్యులు బాలకృష్ణారెడ్డి, ప్రవీణ్, మల్లేశ్వర్‌రెడ్డి, సవారయ్య, శైలజ, స్వప్న, బాలమ్మ పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై ఆసక్తి పెంచుకోవాలి

కందనూలు: మండలంలోని తూడుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సరోజిని నాయుడు పుట్టినరోజు సందర్భంగా బుధవారం విద్యార్థులకు ఆంగ్ల భాషపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ సైకాలజిస్టు, ఆంగ్లభాష నిపుణుడు డా:కె.లక్ష్మణ్ హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఆంగ్లభాషపై ఆసక్తిని పెంచుకోవడానికి సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పి. రఘు, ఉపాధ్యాయురాలు సఫియా సుల్తానా పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే 'కాంగ్రెస్' లక్ష్యం

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- రూ.22.75కోట్లతో బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన



వెల్దండలో బీటీరోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు

వెల్దండ: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఆయా గ్రామాల బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.22.75కోట్లు మంజూరు చేయడంతో ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బీటీరోడ్డు నిర్మించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వెల్దండ నుంచి కంటోనిపల్లి, కుప్పగండ్ల వరకు బీటీరోడ్డు నిర్మాణానికి రూ.4.50కోట్లు, వెల్దండ నుంచి రాచూర్ రూ.5.20కోట్లు, వెల్దండ నుంచి పోతేపల్లి, జూపల్లి వరకు రూ.10.80కోట్లు, దొంగరోడు నుంచి తిమ్మినోనిపల్లి రూ.2.25కోట్ల అంచనాలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. పనులను నాణ్యతగా చేపట్టి త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి

కల్వకుర్తిరూరల్: కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. కల్వకుర్తి మండలం, మార్చాలలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీసింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సింగల్‌విండో డైరెక్టర్లు సంజీవ్‌కుమార్ యాదవ్, వెంకటయ్యగౌడు, మార్కెట్ డైరెక్టర్ కృష్ణ, రాజశేఖర్, మాజీ సర్పంచులు పెద్ది రామకృష్ణ, రామచెంద్రారెడ్డి, తహసీల్దార్ కార్తీక్‌కుమార్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్‌ఐ కురుమూర్తి, కాంట్రాక్టర్లు, నాయకులు ఉన్నారు.

ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను

- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అమ్రాబాద్: అచ్చంపేట నియోజకవర్గంతో పాటు అమ్రాబాద్, పదర మండలాలను అన్నిరంగాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని అమ్రాబాద్, పదర మండలాల పరిధిలో పలు గ్రామాల్లో రూ.8కోట్లతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఆశీర్వదించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, వారిచ్చిన ధైర్యంతో, బాధ్యతతో నియోజకవర్గంతో పాటు అమ్రాబాద్, పదర మండలాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో సాగునీరు, మద్దిమడుగు సమీపంలోని కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం చేయిస్తానన్నారు. కార్యక్రమాల్లో అమ్రాబాద్, పదర మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు హరినారాయణగౌడ్, రామలింగయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ పోషం గణేష్, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మన్ననూర్: ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా అంబేడ్కర్ కాలనీకి మంజూరైన రెండు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. అమ్రాబాద్ మండల కేంద్రంలో ఇప్పటికే రోడ్ల ఆధునీకరణ కోసం రూ:3.50 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ పోషం గణేష్, డైరెక్టర్ బుచ్చయ్య, అచ్చంపేట మార్కెట్, ఉమామహేశ్వర ఆలయం పాలక మండలి డైరెక్టర్లు హన్మంత్‌రెడ్డి, సంబు శోభ వెంకటరమణ, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ఎల్మపల్లిలో సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

వెల్దండ: మండలంలోని చెర్కూర్ గ్రామానికి చెందిన భీమయ్యకు రూ.44వేలు, గాన్‌గట్టుతండాకు చెందిన రవీందర్‌కు రూ.48వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను చెర్కూర్‌లో మార్కెట్ డైరెక్టర్ రాజశేఖర్ బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జంగయ్య, భీమరాజు, వెంకటయ్య, దాసు, రాములు, మల్లేష్, రామస్వామి, భిక్షపతి, చంటి ఉన్నారు.

కొల్లాపూర్‌లో వేరుశనగ మార్కెట్ ఏర్పాటు చేయాలి

కొల్లాపూర్: వ్యవసాయ మార్కెట్‌యార్డులో వేరుశనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూర్గం బాలపీరు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మార్కెట్ యార్డును సందర్శించి రైతులతో మాట్లాడారు. మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవసాయ మార్కెట్‌యార్డు కార్యకలాపాలపై దృష్టి సారించాలని కోరారు. నియోజకవర్గంలో వేరుశనగ పంట సాగు పెద్దమొత్తంలో జరిగిందని, రైతుల సమస్యలను పరిగణలోకి తీసుకొని కొల్లాపూర్‌లో వేరుశనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు లక్ష్మణ్, బురాన్, కురుమయ్య, రాముడు, వెంకటస్వామి ఉన్నారు.

వైభవంగా స్వామివారి కల్యాణం



స్వామి వారి కల్యాణంలో దాత జలందర్‌రెడ్డి దంపతులు



జిల్లా కేంద్రంలో వ్రతాలు చేస్తున్న భక్తులు

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం రెండో వార్షికోత్సవం సందర్భంగా స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం నిర్మాణ దాత అనూష ప్రాజెక్టు ప్రైవేటు లిమిటెడ్ అధినేత, శ్రీమంతుడు జలందర్‌రెడ్డి కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన ఈ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరయ్యారు. అనంతరం భక్తులందరికి అన్నదానం చేశారు. అంతకుముందు పల్లకీ సేవ, యజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో అండపల్లి రామకృష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, కోరె రేణయ్య, మాజీ సర్పంచ్ పెద్దిరాజు, మల్లయ్య, రాజలింగం, జగన్, కృష్ణయ్య, సైదులు, మహిళలు పాల్గొన్నారు.

సత్యనారాయణ వ్రతాలు

కందనూలు: జిల్లా కేంద్రంలోని సీతారామస్వామి ఆలయంలో మాఘమాస పౌర్ణమి సందర్భంగా శ్రీ రామసహిత సత్యనారాయణస్వామి సామూహిక వ్రతాలు ఆలయ పూజారి కందాడై వరదరాజన్ అయ్యంగార్ నిర్వహించారు.

భక్తి శ్రద్ధలతో..

తిమ్మాజిపేట: మండలంలోని అప్పాజిపల్లి శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి ఆలయ ఆవరణలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. అప్పాజిపల్లికి చెందిన మంజుల, రాంచంద్రారెడ్డి దంపతులు, వెలుగొండకు చెందిన నాగోల్ కృష్ణవేణి, మాధవరెడ్డి దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఆలయంలో యజ్ఞాలు

తాడూరు: మండలంలోని శిర్సవాడ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామివారికి అభిషేకం, సహస్రనామ హోమం అనంతరం అన్నప్రసాద వితరణ నిర్వహించారు. శిర్సవాడ కాలనీకి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి-భాగ్యమ్మ దంపతులు పాల్గొని యజ్ఞ హోమాలు నిర్వహించారు.

విద్యాభివృద్ధికి సహకరించాలి

తాడూరు: సమాజంలోని బడుగు, బలహీన వర్గాల వారికి విద్యలో రాణించేందుకు తోడ్పాటు అందించాలని మండల దళిత నేతలు ఐతోలు లక్ష్మయ్య, బాలవెంకటయ్య, బోనాసి లక్ష్మయ్యలు విద్యాశాఖ సభ్యుడిని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని హెడ్ ఆఫీస్‌లో విద్యాశాఖ సభ్యుడు చారగొండ వెంకటేష్‌ను కలిసి మండలానికి సంబంధించి విద్యపరమైన విషయాలను వారు వివరించారు. అనంతరం ఆయనను సన్మానించారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



చారకొండ: మండల కేంద్రంతో పాటు, పరిధిలోని మర్రిపల్లి, తిమ్మాయిపల్లి, రామచంద్రాపురం, కమల్‌పూర్, గైరాన్‌తండాలో బుధవారం జాతీయ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో చేసిన పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు నిధుల దుర్వినియోగంపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏపీఓ లక్ష్మయ్య మట్లాడుతూ మండలంలో ఉపాధి పనులు 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి వరకు జరిగిన పనులపై ఆడిట్ చేసినట్లు తెలిపారు. మండలంలోని 17 గ్రామాల్లో ఆడిట్ పూర్తి అయినట్లు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల స్థాయి సమాజిక తనిఖీ వేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీఓ తెలిపారు. కార్యక్రమాల్లో డీటీ విద్యాధరిరెడ్డి, ఆడిట్ బృందం, ఉపాధి అధికారులు, ఆయా గ్రామాల్లో నాయకులు ఉన్నారు.

1104 యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



నాగర్‌కర్నూల్‌లో 1104 యూనియన్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్‌రూరల్/వెల్దండ: పట్టణంలోని జిల్లా విద్యుత్ కార్యాలయం వద్ద బుధవారం 1104 ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ యూనియన్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకులు రాంచందర్, కమిటీ సభ్యులు 1104 యూనియన్ జెండాను ఆవిష్కరించారు. యూనియన్ ఆవిర్భవించి 74 ఏళ్లు పూర్తిచేసుకుని 75వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని, యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేదన్నారు. కార్యక్ర మంలో యూనియన్ నాయకులు ఉపేంద్ర, మోహన్‌రెడ్డి, వెంకటేష్, సరిత, నిరంజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

- వెల్దండ మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో 1104 విద్యుత్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి తిరుపతయ్య, ప్రవీణ్, బంగారి, యూనియన్ అధ్యక్షులు నర్సిరెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్, ప్రవీణ్, కల్యాణ్, దయాకర్, నాగేంద్ర, పురుషోత్తం, మాధవ, లష్కర్, లాల్‌సింగ్, రామకృష్ణ, శ్రీనివాసులు, కృష్ణ, గిరి ఉన్నారు.

సమస్యలు పరిష్కరించుకుందాం

అచ్చంపేట రూరల్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ కార్మిక సంఘం 1104 కృషి చేస్తోందని యూనియన్ అచ్చంపేట అధ్యక్షుడు శంకర్ అన్నారు. అచ్చంపేటలో యూనియన్ 75 వసంతాల వేడుకలు నిర్వహించారు.

సామాజిక సేవలో ముందుండాలి

కల్వకుర్తి రూరల్: సామాజిక సేవలో ప్రతిఒక్కరూ ముందుండాలని, అలాంటి వారికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ డా.కోటేశ్వరరావు అన్నారు. బుధవారం పట్టణంలోని ల్యాబ్ నిర్వహిస్తున్న సంపత్ కుమార్ నూతనంగా పరీక్షల కోసం తీసుకొచ్చిన యంత్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మున్సిపాలిటీలోని తిమ్మరాశిపల్లిలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్మించే సంక్షేమ భవనానికి భూమిపూజ చేశారు. లయన్ ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ సొసైటీ నిర్మాణానికి తనవంతుగా రూ.లక్ష సహాయం అందిస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చెన్నకిషన్ రెడ్డి, డా. దామోదర్ రెడ్డి, సంపత్, జనార్దన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మహేష్, నరసింహ, రమేష్ బాబు, పలువురు పాల్గొన్నారు.

కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి

నాగర్‌కర్నూల్‌రూరల్: ఆస్పత్రిలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని బుధవారం సీఐటీయూ నాయకులు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్, డాక్టర్ రఘుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు పొదిల రామయ్య మాట్లాడుతూ గతంలో పని చేసిన కన్సల్టెన్సీ వేతనాలు సక్రమంగా చెల్లించకుండా కాంట్రాక్టరు కార్మికులను ఇబ్బందులకు గురిచేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాత కాంట్రాక్టర్‌ను తొలగించి కొత్త వారికి అప్పగించి కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణమ్మ, రాధ, రేణుక, రంజాన్‌బీ, సుల్తాన్, కృష్ణమ్మ, అక్బర్, శివలీల పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించాలని ఏపీఎం బాల్‌చంద్రయ్య కోరారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రతినెల క్రమం తప్పకుండా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు.

అమెరికా వైఖరి అమానుషం

నాగర్‌కర్నూల్‌రూరల్: వివిధ అవసరాల రీత్యా అమెరికాకు వెళ్లే భారత యువతను ఆ దేశం తిరిగి వెనక్కి పంపడం అమానుషమైన చర్య అని డీవైఎఫ్‌ఐ నాయకులు సుల్తాన్ తెలిపారు. వలస భారతీయుల కాళ్లు, చేతులకు సంకెళ్లు వేసి యుద్ధ ఖైదీలుగా పంపించడం ఘోరమన్నారు. బుధవారం అమెరికా వైఖరికి నిరసనగా డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డీవైఎఫ్‌ఐ నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ నాయకులు సుల్తాన్, కల్యాణ్, బద్రి, మద్దిలేటి, శివ, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం



పెంట్లవెల్లిలో జడకోలాటంలో యువకులు



పెంట్లవెల్లిలో తేరు మహోత్సవంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

పెంట్లవెల్లి: పట్టణంలో వేంకటేశ్వర స్వామి రథోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వీధుల్లో భజనలు, కోలాటాలు, బొడ్డెమ్మలు వేస్తూ ఘనంగా తేరు మహోత్సవం ముందుకు సాగించారు. గోవింద నామస్మరణతో పట్టణమంతా మార్మోగింది.

ఆలయ అభివృద్ధి చేస్తా : మంత్రి జూపల్లి

వేంకటేశ్వరస్వామి రథోత్సవంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి తేరు మహోత్సవానికి విచ్చేసిన ప్రజలకు, భక్తులకు స్వామివారి ఆశీస్సులు ఉండాలని, గ్రామాభివృద్ధికి, ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ జంగం జీవన్‌కుమార్, సువర్ణ రామన్‌గౌడ్, డీఎస్‌పీ శ్రీనివాస్, శేషు, కోట్ల సురేందర్, వెంకటస్వామి, నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్, రాజేష్, ఎర్ర శ్రీను, మూలె కుమార్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కోడేరు: మండల కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగే వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాత సేవ, పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, కలశస్థాపన, మహా మంగళహారతి, మంత్రపుష్పం, పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు రాఘవేంద్రశర్మ తెలిపారు.

విద్యార్థినులు ఉన్నత లక్ష్యంతో చదువుకోవాలి

ఉప్పునుంతల: విద్యార్థినులు ఉన్నత లక్ష్యంతో శ్రద్ధ పెట్టి చదువుకుంటే మంచి ఫలితాలు వస్తాయని కేజీబీవీల జిల్లా పర్యవేక్షణ అధికారిణి శోభారాణి సూచించారు. బుధవారం స్థానిక కేజీబీవీని ఆమె సందర్శించారు. విద్యాలయంలో బోధన విధానాన్ని ఆమె తరగతి గదుల్లో పరిశీంచారు. మెనూ ప్రకారం అందిస్తున్న ఆహార పదార్థాలను తనిఖీ చేసి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. స్టోర్ రూంను స్వయంగా చూసిన పర్యవేక్షణ అధికారిణి పప్పు దినుసులు, కూరగాయలు విషయంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా పర్యవేక్షణాధికారిణి మాట్లాడుతూ సమాజంలోని వెనకబడిన సమూహాల బాలికలకు ప్రాథమిక, ఉన్నత స్థాయితోపాటు కళాశాల స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన కేజీబీవీలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వార్షిక పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థినులు పట్టుదలతో చదుకోవాలని సూచించారు.



కేజీబీవీలో భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా పర్యవేక్షణ అధికారిణి శోభారాణి

పంచాయతీ కార్యదర్శుల బదిలీ నిలిపేయాలి

తెలకపల్లి: పంచాయతీ కార్యదర్శుల బదిలీలను వెంటనే నిలిపేయాలని స్వేరోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపాకుల శివశంకర్ డిమాండ్ చేశా రు. బుధవారం మండల ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్వేరోస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ మండలంలో డిప్యూటేషన్ పేరుతో గ్రామ పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేస్తున్నారన్నారు. ఈ బదిలీల వెనక రాజకీయ కుట్ర దాగి ఉందని, రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గ్రామ పంచాయతీలను ఏకగ్రీవం చేయడానికే కార్యదర్శులను డిప్యూటేషన్ పేరుతో బదిలీ చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రోత్సాహంతో బదిలీలు చేస్తున్నారన్నారు. వెంటనే కార్యదర్శుల బదిలీలను నిలిపేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీ ఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో శివశంకర్, ధర్మరాజు, సంపత్ కుమార్, శివ, బాలకృష్ణ, రాములు, మొగులాలి, గణేష్, బాలస్వామి పాల్గొన్నారు.

మాచారంలో వైద్య శిబిరం

మన్ననూర్: అమ్రాబాద్ మండలం మాచారంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఆలయం వద్ద నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులు వైద్య శిబిరంలో పరీక్షలు చేసుకున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, చర్మ వ్యాధులు, కీళ్ల నొప్పులకు మందులు పంపిణీ చేశారు. శిబిరాన్ని నిర్వాహణ తీరును ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించి వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పల్లెదవాఖాన వైద్యాధికారి భవితేజ, జలందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు జ్యోతి, అంజమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

అందుబాటులో సబ్సిడీ మినుములు

లింగాల: మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు వంద శాతం సబ్సిడీతో మినుములు అందజేయనున్నట్లు ఏఈఓ రవికుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం మండల కేంద్రంలోని రైతు వేదికలో 4 కేజీల బ్యాగ్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులు భూమి పాసు పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్‌లను దరఖాస్తు ఫారానికి జత చేసి ఇవ్వాలని ఏఈఓ తెలిపారు. నిబంధనల ప్రకారం మినుములను అర్హత ఉన్న రైతులకు అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎం మృతి

కొల్లాపూర్: మండలంలోని మాచినేనిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం పోశమోని రాములు(80) బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఉపాధ్యాయుడిగా, నాటకరంగ కళాకారుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. మాచినేనిపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో మాజీ ఎంపీపీలు నరేందర్ రెడ్డి, గాదెల సుధారాణి, బీఆర్‌ఎస్ నాయకులు సాంబశివుడు యాదవ్, కట్టా శ్రీనివాసులు, రిటైర్డ్ ఉపాధ్యాయ సంఘం, యాదవ సంఘం నాయకులు, ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు, తదితరులు నివాళులర్పించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన కొమ్ము లక్ష్మమ్మకు బుధవారం సింగల్‌విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడు వ్యక్తిగతంగా రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. విద్యుదాఘాతంతో ఇంట్లోని వస్తువులు దగ్ధమైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు.

విద్యకు బడ్జెట్ కేటాయించాలి

అచ్చంపేట రూరల్: ప్రభు త్వం విద్యారంగానికి 15శా తం బడ్జెట్ కేటాయించాలని బహుజన ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ స మీక్షత భవనంలో బీటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను డీఈఓ రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడారు.

విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

పెద్దకొత్తపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని బీఆర్‌ఎస్ ఓయూ విద్యార్థి నాయకుడు మారేడు ఈశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడంతో విద్యారంగం కుంటుపడిందన్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించి, డీఈఓ, ఎంఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

కేసరి కళావేదిక అధ్యక్షుడిగా తగిలి వెంకటపతి

కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా కేసరి కళావేదికను ఏర్పాటు చేసినట్లు నూతన అధ్యక్షుడు తగిలి వెంకటపతి బుధవారం ఒక ప్రటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా వనపట్ల సుబ్బయ్య, ఉపాధ్యక్షులుగా సింగం విజయ్‌గౌడు, ఎదిరెపల్లి కాశన్న, కార్యదర్శిగా తగిలి రాంచందర్, కోశాధికారిగా ముచ్చర్ల దినకర్, కార్యవర్గ సభ్యులుగా జయ మ్మ, బాబుమియ్య, నరేందర్, తదితరులను ఎన్నుకున్నట్లుగా తెలిపారు.

మండల స్థాయి క్విజ్ పోటీలు

తెలకపల్లి: మండలంలోని గడ్డంపల్లిలో బుధవారం వండర్స్ థాట్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గడ్డంపల్లి ఎంపీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో గెలుపొందగా, తెలకపల్లి ఎంజేపీటీబీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థుల కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు వెంకటస్వామి, ప్రకాశ్, శంకర్ రెడ్డి, శివకాశి, వండర్స్ థాట్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.